# వాస్తవ నేస్తం

LOCAL NEWS

సోమవారం 6 జనవరి 2025




# స్థానిక వార్తలు

## ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్

**వాస్తవ నేస్తం,తలమడుగు:** కామారెడ్డి సభలో కాంగ్రెస్ ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌తో పాటు ముదిరాజ్‌లను బీసీ(డీ) నుంచి బీసీ(ఏ)లోకి మారుస్తానన్న హామీని అమలుచేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం తలమడుగు మండలం రుయ్యాడిలో గ్రామంలో నిర్వహించిన ముదిరాజ్ జెండా పండగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘ భవనం దగ్గర జండాను ముదిరాజ్ సంఘం గ్రామ పెద్ద రామన్న జండా ఆవిష్కరణ చేసి సంఘం సభ్యులను సన్మానించారు.అనంతరం ఇటీవల మృతి చెందిన బైండ్ల గణపతి కు సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ఉద్యోగుల సంఘం విభాగం నాయకులు మోతే



శ్రీనివాస్,బైండ్ల సుభాస్,గోనెల గంగన్న, బొజ్జ మోహన్,బైండ్ల రమాకాంత్,బొజ్జ మచ్చేందర్,ఎలవేణి కృష్ణ, దర్శనాల నర్సింలు, బొజ్జ బాలాజీ, బొజ్జ పండరి, లక్ష్మన్న ,రామన్న, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లి(బి)లో పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం



**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండలం పల్లి(బి) గ్రామంలో ఆదివారం పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యాశాల డిఎల్ డిఏ ఏడి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ,పశు వైద్య చికిత్సలు, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలకు నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి లావణ్య, వెటర్నరీ అసిస్టెంట్ సౌమ్య, గోపాల మిత్రలు జంగు,గంగన్న,రాజు,ఆశన్న,సాయి,విజయ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

### – బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్



**వాస్తవ నేస్తం,బోథ్:** ఏఐసీసీ ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీపదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ సెక్రెటరీ సత్తు మల్లేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశంలో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వృద్ధ ఆశ్రమంలో పక్షుల దినోత్సవం



**వాస్తవ నేస్తం,బోథ్:** జాతీయ పక్షుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేశ్ ఆదివారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి పక్షి దినోత్సవం నిర్వహించి వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో బర్డ్ ఫీడర్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కౌటిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి సన్మానం..



**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఇటీవల జరిగిన పోలీస్ రిక్రూట్మెంట్‌లో బేటాలియన్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలానికి చెందిన సందీప్ ను గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకుడి తండ్రి హన్మాండ్లు, ఉద్యోగులు అశోక్, చెన్నప్ప, కొలంబస్,శ్రీనివాస్, రాజు, గంగాధర్,ఆనంద్, అరుణ్, శ్రీనివాస్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. యువకుడి మృతి



**వాస్తవ నేస్తం,కోటగిరికి:** మండల కేంద్రంలోని దేవుని గుట్ట దండాలో ఆదివారం ఉదయం కోళ్ల వ్యాన్ ను, బైక్ ఢీ కొని యవకుడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేంద్ర పురానికి చెందిన గైని పవన్ (27) అనే యువకుడు బైక్ పై పొలం పని నిమిత్తం వెళ్తుండగా దెవుని గుట్ట తాండ వద్ద ఎదురుగ వస్తున్నా కోళ్ల వ్యాన్ ను ఢీ కొట్టడంతో తలకి బలంగా గాయాలు కావడంతో వెంటనే గ్రామస్తులు స్మందించి 108 సమాచారం అందించారు. వెంటనే అంబులెన్సు సిబ్బంది క్షతగ్రాతుడిని బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నిజామాబాద్ తరలించగా జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# కేశవపట్నంలో కార్డెన్ సెర్చ్..

### మా ఇళ్ల మీదికే వస్తారా అంటూ.. అటవీ అధికారులపై ఎదురు దాడి..

### బీట్ అధికారికి గాయాలు.. వాహనం ధ్వంసం.. రూ.2 లక్షల కలప స్వాధీనం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో మరో ఊహించని పరిణామం చోటు చేసు కుంది. మొన్న కొడంగల్ లో ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడి ఘటన మరువక ముందే మరో ఘటన జరిగింది. కార్డెన్ సెర్చ్ కు వెళ్లిన అటవీ అధికారులపై ఆ గ్రామ ప్రజలు తిరగబడ్డారు. ఏకంగా వారిపై దాడి చేశారు. ఈ దాడి లో బీట్ అధికారి నౌసిలాల్ జాదవ్ కు గాయాలయ్యాయి. అక్కడితో ఆగకుండా అటవీ శాఖ వాహనాన్ని సైతం ధ్వంసం చేశారు. అటవీశాఖ అధికారులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ జిల్లా కలప స్మగ్లర్ల గ్రామంగా పేరొందిన కేశవపట్నంలో అదే గ్రామానికి చెందిన కొందరు స్మగ్లర్లు అక్రమంగా టేకు కలప దుంగలను రవాణా చేయడానికి నిల్వ ఉంచినట్లు ముందస్తు సమాచారం అందింది. కవ్వాల్ టైగర్ రెంజీ ఉట్నూర్ డివిజన్ ఎఫ్డీఓ రేవంత్ చంద్ర రెడ్డి ఆదే శాల మేరకు ఆదివారం ఇచ్చోడ డివిజన్ అటవీ శాఖ అధికారులు తెల్లవారు జామున ఆ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పలువురి ఇండ్లలో తనిఖీలు చేపట్టగా కలప దుంగలు, చెక్కలు, ఫర్నిచర్ దొరికింది. వాటినీ స్వాధీ నం చేసుకుంటున్న క్రమంలో ముల్తానీలు తిరగ బడ్డారు. మా ఇళ్ల మీదికే వస్తారా అంటూ.. నిల్వ ఉంచిన కలపను తమ ఇండ్ల నుంచి తీసుకెళ్ల నీయకుండా అధికారులను అడ్డుకున్నారు. బీట్ అధికారి నౌశిలాల్ జాదవ్ పై ముల్తానీలు దాడి చేయడంతో ఆయనకు గాయాలయ్యాయి. ఆవేశంతో అటవీ శాఖ వాహనం అద్దాలు పగుల గొట్టారు. వెంటనే జరిగిన విషయాన్ని ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై తిరుపతికి అటవీ అధికారులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. గ్రామానికి పోలీసు బలగాలు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ముల్తానీల ఇళ్లల్లో నిల్వ ఉంచిన కలప దుంగలు, టేకు చెక్కలు, ఫర్నిచర్లను స్వాధీనం పరుచుకున్నారు. వీటి విలువ రూ 2 లక్షల వరకు ఉంటుందని అటల్ శాఖ అధికారులు తెలిపారు.

**22 మంది పై కేసులు నమోదు: ఎఫ్డీఓ రేవంత్ చంద్ర రెడ్డి వెల్లడి**

కేశవపట్నంలో కార్డెన్ సెర్చ్ కు వెళ్లిన అటవీ అధికారు లపై 22 మంది ముల్తానీలు దాడులకు పాల్పడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే వారిని పట్టుకుంటామన్నారు. దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అడవుల సంరక్షణ కు, అక్రమ కలప నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. కేశవ పట్నం ముల్తానీలు కలప స్మగ్లింగ్ ను మానుకుంటే వారికి ఉపాధి అవకా శాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీ సులు విచారణ జరుపుతున్నారనీ ఆయన వివరించారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

### జిల్లాలో ఉన్న ముఖ్య సంఘాలతో కలిసి పనిచేస్తాం: బోమ్మినేని బోయినపల్లి



**వాస్తవ నేస్తం,ఖమ్మం:** తెలంగాణ పోరాట స్ఫూర్తితో సమస్యలు పరిష్కరం కోసం పోరాడుదామని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అద్యక్షార్యదర్శులు బోమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో జిల్లా కమిటీ సభ్యులు మండలాద్యాక్షార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆర్ఎంపి లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలౌమతున్నాయని టిజిఎంఎసీ ఎన్ఎంసీ లు సంయుక్తంగా చేస్తున్న దాడులతో గ్రామీణ వైద్యులు రోడ్డు పై పడాల్సిన పరిస్థితి ఏర్పడోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులు తమ పరిధికి మించిన వైద్యం చేయకూడదని పదేపదే చెబుతున్న కొంతమంది ఆర్ఎంపి లు పెడచెవిన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉన్న ముఖ్య సంఘాలతో త్వరలో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐక్య మహ బహిరంగ సభ ఏర్పాటు చేసి అధికార పక్షం ,ప్రతిపక్షం, వామపక్ష పార్టీలు సామాజిక ఉద్యమకారులు మేధావులు ఒకే సభపైకి తెచ్చి సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. ఈ మహసభ విజయవంతం కోసం ఈ నాలుగు సంఘాల ముఖ్యులతో నాలుగు ఐదురోజుల్లో చర్చలు జరిపి తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర నాయకులు కొంగర గోపి జిల్లా గౌరద్యాక్షులు ఆవుకు వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షుడు జెడి మూర్తి జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా ముజీ పుల్లారెడ్డి రమేష్ మాధవరెడ్డి గోపాల్ జి రామారావు శ్రీహరి రహీం మీరా పెంటుసాహెబ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు అబద్ధం.. వరంగల్ డిక్లరేషన్ మోసం

**కృష్ణకాలనీ, జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అబద్ధం..చివరకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఎకరానికి రూ.15వేలు ఇస్తానని మోసం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గత్యంతరం లేని పరిస్థితులో శనివారం క్యాబినెట్ మీటింగ్ పెట్టి రైతు డిక్లరేషన్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని రైతు డిక్లరేషన్ చేసి, ఇప్పుడు రూ.12వేలు ఇస్తానని రైతులను మోసం చేసిందని అన్నారు. రైతుల కిచ్చిన హామీల గురించి అడిగితే ప్రభుత్వం ముఖం చాటేస్తున్నదని మండిపడ్డారు. అంతే కాదు.. రూ.2లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు కొద్దిమందికి మాత్రమే జరిగిందన్నారు. రైతుభరోసా పూర్తిస్థాయిలో రుణమాఫీ, సన్న, దొడ్డు వడ్లకు రూ. 500బోనస్, వృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, మహిళలకు రూ. 2,500, రూ.500కే గ్యాస్, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి తులం బంగారం పథకాలను ఎప్పుడు ఇస్తారో ప్రకటించి, కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శబ్దం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా రసమయి బాలకిషన్

**మానకొండూర్ రూరల్ :** ఆరో గ్యారంటీ అయిన రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని మానకొండూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో పల్లెమీద చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో రైతు భరోసాకు రూ.15 వేలు ఇవ్వాలని రైతుల తరపున నిరసన, ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మాట, ప్రతి హామీని విస్మరిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్లీ మళ్లీ నిరూపించుకున్నదని మండిపడ్డారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చడం సరికాదన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

